# యువకులు క్రీడల్లో రాణించాలి

బోథ్: బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, జనవరి 19 : యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. మొదటి బహుమతి ఇచ్చోడ క్రికెట్ జట్టుకు కప్ ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ ఇచ్చోడ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

### పరామర్శ

బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన కలిగేటి సంటన్న ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు సురేందర్ యాదవ్, గ్రామస్తులు ఉన్నారు.

### కిషన్ మహారాజ్‌కు సన్మానం

నేరడిగొండ, జనవరి 19 : ఆదిలాబాద్ దుర్గామాత ఆలయ ప్రధాన అర్చకుడు కిషన్ మహారాజ్‌ను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సన్మానించారు. నేరడిగొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో ఎమ్మెల్యే మహారాజ్‌కు శాలువా కప్పి ఆశీర్వాదం తీసుకున్నారు. దుర్గామాత ఆలయ విశిష్టతను కిషన్ మహారాజ్ ఎమ్మెల్యేకు వివరించారు. ఇక్కడ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

### ఎమ్మెల్యేను ఆహ్వానించిన వాగ్దారి గ్రామస్తులు

నేరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామంలో పూలాజీ బాబా వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 20, 21 తేదీల్లో వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు మురళి, ప్రదీప్, గ్రామస్తులు ఉన్నారు.

### దైవ మార్గంలో నడువాలి

గుడిహత్నూర్, జనవరి 19 : ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడుస్తూ శాంతి సమానత్వాలకు ప్రతీకగా నిలువాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గుడిహత్నూర్ మండలం డోంగర్‌గాం సమీపంలోని రోమన్ క్యాథలిక్ చర్చి వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. చర్చి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జీ తిరుమల్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జాదవ్ భీంరావ్ నాయక్, పవార్ రవి నాయక్, బేర దేవన్న, తెలంగే మాధవ్, ప్రకాశ్, సుధాకర్, పాటిల్ రాందాస్, నక్క భూమన్న, ఖలీల్, విఠల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయాలి

కరపత్రాలు విడుదల చేస్తున్న గ్రామీణ పేదల సంఘం నాయకులు

ఉట్నూర్, జనవరి 19 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు చేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతవత్ రాందాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని ప్రెస్ భవన్‌లో కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అంక్షలు లేకుండా రైతులకు రూ.2 లక్షల రూణ మాఫీ, రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ.15 వేలు అమలు చేయాలని, వరి పంటకు బోనస్ చెల్లించాలని, అర్హులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ఆసరా పింఛన్లు పెంచాలని, ప్రతి మహిళకు నెలకు రూ.2500 చెల్లించాలని, నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామీణ పేదల సంఘం తరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, భీంరావ్, సోనేరావ్, అర్జున్, శ్రీహరి, మహేశ్, వెంకటేశ్, నరేశ్ పాల్గొన్నారు.

# రైతన్న నిరీక్షణ

- డీడీలు కట్టినా.. కరెంట్ కనెక్షన్లు ఇవ్వని వైనం
- వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఖానాపూర్ మండలంలో 376 మంది పడిగాపులు
- అస్తవ్యస్తంగా విద్యుత్ శాఖ పని తీరు

ఖానాపూర్ విద్యుత్ శాఖ కార్యాలయం

ఖానాపూర్, జనవరి 19: వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్ల కోసం ఖానాపూర్ మండల రైతులు కొన్ని నెలల నుంచి ఎదురు చూస్తున్నారు. విద్యుత్ సరఫరా కోసం అవసరమైన డీడీలు తీసి కార్యాలయాల్లో అప్పగించి నెలలు గడిచినా కనెక్షన్లు ఇవ్వడం లేదు. అర్హులైన రైతులకు స్తంభాలు ఏర్పాటు చేసి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉన్నా.. అధికారులు, కాంట్రాక్టర్లు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులు మాత్రం కార్యాలయం చుట్టూ చెప్పులరిగేల తిరుగుతుండగా అధికారులు వచ్చి చేస్తాం అనడం తప్ప పనులు కొనసాగించడం లేదు. ఖానాపూర్‌లో విద్యుత్ శాఖ అధికారుల పని తీరు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నది. గత ప్రభుత్వంలో దరఖాస్తులు పెట్టుకున్న రైతులకు కూడా ఇప్పటి వరకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఖానాపూర్ మండలంలో 376 మంది రైతులు బోరు, బావుల కోసం విద్యుత్ మోటర్లు అమర్చుకోవడానికి కరెంట్ కనెక్షన్లకు దరఖాస్తులు చేసుకున్నారు. డీడీ కట్టినప్పటి నుంచి రైతులు అధికారుల చుట్టూ తిరగడమే పని పెట్టుకున్నారు. అధికారుల ప్రోద్బలంతో కాంట్రాక్టర్లు రైతులపై అత్యుత్సాహం చూపుతున్నారు. సక్రమైన దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టి అడ్డదారుల్లో వచ్చిన వారికి కనెక్షన్లు అందించడం వల్లే గందరగోళం నెలకొన్నది. నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా పనులు మాత్రం కాసులు ముట్టజెప్పే వారికే జరుగుతున్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

### విద్యుత్ కనెక్షన్ పొందడం ఇలా...

వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్‌కు అవసరమైన నిబంధనలు ఉన్నప్పటికీ అవి అమలు కావడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కనెక్షన్, సర్వీస్ నంబర్ కావాల్సిన రైతులు మీసేవ కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో ముందుగా నమోదు చేసుకోవాలి. రైతు పట్టాపాస్ పుస్తకం, రెండు ఫొటోలు, ఇంటి కరెంట్ బిల్ ఇవ్వడం ద్వారా నిర్వాహకులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం బ్యాంకు నుంచి విద్యుత్ శాఖ పేరుతో డీడీలు తీయాలి. ఈ దరఖాస్తును విద్యుత్ శాఖ ఏఈకి అందజేయాలి. అనంతరం లైన్‌మెన్ ద్వారా రైతుకు ఎన్ని స్తంభాలు, వైరు అవసరమవుతుందో అంచనా వేసి వివరాలను ఏఈ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు మంజూరైన వెంటనే కాంట్రాక్టర్ ద్వారా అధికారులు పనులను చేయిస్తారు.

### విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదు

మూడేండ్ల కిందట కరెంట్ కనెక్షన్ కోసం డీడీలు తీసి కరెంట్ ఆఫీసులో ఇచ్చాను. ఏడాది కిందట స్తంభాలు ఇచ్చారు. కానీ వైరు ఇంత వరకు ఇవ్వలేదు. మూడు సంవత్సరాల విద్యుత్ బిల్లు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాంట్రాక్టర్‌ను అడిగితే సార్లు మెటీరియల్ ఇవ్వలేదు. ఇస్తే వచ్చి చేస్తామంటున్నారు తప్ప ఇప్పటి వరకు అతీగతి లేదు. విద్యుత్ ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకున్న ఎవరు పట్టించుకోలేదు. నిబంధనల ప్రకారం డీడీలు కట్టించుకొని కనెక్షన్, సర్వీస్ నంబర్ ఇవ్వడంలో అధికారులు సతాయిస్తున్నారు. పెద్దసార్లు నాకు కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

-వల్లెర్ల గంగవ్వ, రైతు, పాత తర్లపాడు

# నిర్మల్ కవులకు జాతీయ పురస్కారాలు

కవులను సన్మానిస్తున్న నిర్వాహకులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 19: నిర్మల్‌కు చెందిన ప్రముఖ కవులు అంబటి నారాయణ, నేరెళ్ల హనుమంతుకు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ, శ్రీ ఆర్యాణి సకల కళావేదిక ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో ఆదివారం సంక్రాంతి ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కవి రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంబటి నారాయణకు సాహిత్యరత్న, సాహితీ సేవలతో పాటు సామాజిక సేవలు చేస్తున్న నేరెళ్ల హనుమంతుకు సాహితీ కిరణం పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు, కవులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తరగతుల సందర్శన

నిర్మల్ అర్బన్, జనవరి 19 : నిర్మల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రత్యేక తరగతులను రాష్ట్ర కోఆర్డినేటర్ జీ సుజాత, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ సందర్శించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక తరగతులు వినియోగించుకొని ఆయా విషయాలలో తర్ఫీదు పొందాలన్నారు. అదే విధంగా స్టడీ సెంటర్‌ను రెగ్యులర్‌గా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ పీ సుచిత్ర, అసిస్టెంట్ కోఆర్డినేటర్ అజీజ్‌ఖాన్, ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు సందర్శిస్తున్న రాష్ట్ర కోఆర్డినేటర్ సుజాత

# కుమ్మరి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

నర్సాపూర్(జీ), జనవరి 19 : నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ)లో కుమ్మరి సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడిగా కుమ్మరి రాజేందర్, ఉపాధ్యక్షుడు, క్యాషియర్‌గా రాజన్న, సలహా సభ్యులుగా గణేశ్, పెద్ద రాజేశ్వర్, మహేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుమ్మరి సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికైన కుమ్మరి సంఘం సభ్యులు

## నూతన కార్యవర్గం

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 19 : నిర్మల్‌లోని ప్రియదర్శిని గర్‌లో పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. గౌరవాధ్యక్షుడిగా మిట్టపెల్లి నర్సయ్య, అధ్యక్షుడిగా ఆడెపు సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా జల్ద రాజేశ్వర్, కోశాధికారిగా ఎడెల్లి రాజేశ్వర్, ఉప కోశాధికారిగా పులిపేట నర్సయ్య, ఉపాధ్యక్షులుగా గుర్రం నర్సయ్య, చిప్ప గంగయ్య, సహ కార్యదర్శులుగా అయిట్ల భూమేశ్, శ్రీరాం మురళి, గౌరవ సలహా సభ్యులుగా చిలుక రమణ, కస్తూరి శంకర్, కట్కం మురళి, కందూరి శంకర్, మాన్సూరి పోశెట్టి, బూర ఉమాశంకర్ ఎన్నికయ్యారు.

## రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం

ఖానాపూర్, జనవరి 19: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల రేషన్ డీలర్లతో తహసీల్దార్ శివరాజ్ ఆదివారం తహసీల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల జారీలో డీలర్ల పాత్ర కీలకమని, అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని సూచించారు. అనర్హులను గుర్తించి కార్డుల నుంచి తొలగించేలా చర్యలు చేపట్టాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. సమావేశంలో మండల రేషన్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు గుడిహత్నూర్‌లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

గుడిహత్నూర్, జనవరి 19 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు డీఈ జే సుభాష్, గుడిహత్నూర్ ఏఈ గౌతం తెలిపారు. గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, ఉట్నూర్, సిరికొండ మండలాల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు వివరించి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ వేదిక సమయంలో హాజరై కరెంట్ సమస్యలను విద్యుత్ అధికారులకు లిఖిత పూర్వకంగా అందజేసి పరిష్కరించుకోవాలని సూచించారు.

## ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నార్నూర్, జనవరి 19 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తమ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సురేశ్, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యక్షుడు శివాజీ, నాయకులు అలంఖాన్, సుల్తాన్‌ఖాన్ పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

నిర్మల్ అర్బన్, జనవరి 19 : నిర్మల్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులంతా క్షేత్ర స్థాయిలో నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేలో ఉన్నందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి క్షేత్రస్థాయిలో అధికారులకు సహకరించాలని కోరారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ అర్బన్, జనవరి 19 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వే, గ్రామ వార్డు సభలు, పథకాల అమలుపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్‌తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలని సూచించారు. సర్వేలో పేర్లులేని వారిని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే విధంగా సూచించాలన్నారు.

బోథ్, జనవరి 19 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామంలో ఆదివారం రైతు భరోసా పథకానికి సర్వే నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి కొట్టూరి రాము సాగు భూములు, వ్యవసాయేతర భూముల వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మురళీధర్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

అవగాహన కల్పిస్తున్న పట్టణ ఎస్ఐ గౌస్

బైంసా, జనవరి 19 : రోడ్డు భద్రత అందరి బాధ్యత అని పట్టణ ఎస్ఐ గౌస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్మల్‌లోని ఆర్టీసీ బస్టాండ్, ఆటో స్టాండ్‌లలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై ఉండే సూచనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. డ్రైవర్లు మద్యం తాగి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 19: నిర్మల్‌కు చెందిన మున్నూరు కాపు యువజన సంఘం సభ్యుడు కొప్పుల మురళి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆదివారం మున్నూరు కాపు యువజన సంఘం తరపున రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంట రాకేశ్, కార్యదర్శి ఆకుల ప్రవీణ్, కోశాధికారి చిరంజీవి, ఉపాధ్యక్షులు మార్కుంట అనిల్, నరేందర్, ఉప కోశాధికారి ఇప్ప శేఖర్, సంయుక్త కార్యదర్శి నవీన్, కౌన్సిలర్లు శ్రీధర్, పద్మాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వేర్వేరు కారణాలతో నలుగురి ఆత్మహత్య

రాథోడ్ గోకుల్(ఫైల్)

ఉట్నూర్ రూరల్, జనవరి 19 : పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లింగోజితండా గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ మొగిలి తెలిపిన వివరాల ప్రకారం.. లింగోజితండా సేవాదాస్ నగర్‌కు చెందిన రాథోడ్ గోకుల్(40) ఈ నెల 12న మద్యం మత్తులో ఇంటికి వెళ్లాడు. భార్య మందలించడంతో మనస్తాపంతో పురుగుల మందు తాగి వాతులు చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మద్యానికి బానిసై, కుటుంబ కలహాలతో, అప్పుల బాధతో, వ్యక్తి గత కారణాల వల్ల మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రాథమిక విచారణలో వెల్లడైందని తెలిపారు. మృతుని కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### ఉరివేసుకుని

లక్ష్మణచాంద, జనవరి 19 : అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని రాచాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సుమలత, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..రాచాపూర్ గ్రామానికి చెందిన బన్నెబోయిన పోశెట్టి(48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. 15 రోజుల క్రితం నిర్మల్ ప్రభుత్వ దవాఖానలో మోకాళ్ళ ఆపరేషన్ చేసుకున్నప్పటికీ నొప్పులు తగ్గలేదు. దాంతో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమలత తెలిపారు.

### కడుపునొప్పి భరించలేక..

సూర్యవంశీ యోగేశ్(ఫైల్)

భైంసాటౌన్, జనవరి 19 : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని చుమంద్ గ్రామానికి చెందిన సూర్యవంశీ యోగేశ్ (22) ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం..యోగేశ్ కొద్ది రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఎన్నో దవాఖానల్లో చికిత్స చేయించినప్పటికీ నొప్పి తగ్గకపోయేసరికి ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఆర్థిక ఇబ్బందులతో..

వక్కెర ప్రసాద్(ఫైల్)

భైంసాటౌన్, జనవరి 19 : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మహాగాం గ్రామానికి చెందిన వక్కెర ప్రసాద్ (38) చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం ... ప్రసాద్ ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో మానసికంగా బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతను రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదు. శనివారం రాత్రి 11 గంటలకు గ్రామ సమీపంలో ఉన్న కుంట చెరువులో శవమై కనిపించాడు. గమనించిన స్థానికులు కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడికి ఇద్దరు కొడుకులు, భార్య ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చైన్ స్నాచింగ్: రెండున్నర తులాలు అపహరించిన దుండగులు

ఎదులాపురం, జనవరి 19 : ఆదిలాబాద్‌లో ఆదివారం రాత్రి చైన్ స్నాచింగ్‌లో రెండున్నర తులాల బంగారు ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన చోటు చేసుకుంది. శాంతినగర్‌కు చెందిన పత్తివార్ స్వప్న శివాజీ చౌక్ నుంచి శాంతినగర్‌కు ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నది. ఈ క్రమంలోనే రవీంద్రనగర్‌లోని లిటిల్ స్టార్ స్కూల్ సమీపంలోని రెండవ గేటు వద్ద వెనుక నుంచి బైక్‌పై వచ్చి హెల్మెట్ ధరించి ఉన్న ఇద్దరు దుండగులు స్వప్న మెడలో నుంచి చైన్‌ను లాక్కొని వెళ్లారు. ఈ మేరకు ఆమె వన్ టౌన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆ మహిళా వచ్చిన ప్రాంతంలోని సీసీ పుటేజ్‌లను పరిశీలించారు.

## యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

ఎదులాపురం, జనవరి 19: ఆదిలాబాద్‌లోని ఓ కాలనీ చెందిన బాలిక(17) ను ప్రేమిస్తున్నానంటూ మాయ మాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌లోని సుందరయ్య నగర్‌కు చెందిన హన్ అంకుష్ (23) ఈ నెల 10వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆ అమ్మాయికి మాయమాటలు చెప్పి అపహరించాడు. 11వ తేదీన కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మాయమాటలు చెప్పి అపహరించిన యువకుడిని అరెస్టు చేసి ఫోక్సో కేసు, కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

## మహిళ పై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి రిమాండ్

ఇంద్రవెల్లి, జనవరి 19: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం చిచ్ ధరిఖానాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన వాగ్మారే తతాగత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు వాగ్మారే తతాగత్‌పై కేసు నమోదు చేసి పూర్తి విచారణ చేశామని పేర్కొన్నారు. ఆదివారం ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

## సెలవు దినంలో విధులు నిర్వహణ

దస్తురాబాద్, జనవరి 19 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లోని తహసీల్ కార్యాలయంలో ఆదివారం రోజు సైతం సిబ్బంది విధులు నిర్వహించారు. ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జాబితాను కార్యాలయానికి పంపడం జరిగింది. క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించి సర్వే చేసి అర్హులను గుర్తించుటకు గ్రామాల వారిగా జాబితాను పరిశీలించి, వేర్వేరు చేశారు. కాగా రేషన్ కార్డుల కోసం అర్హులను గుర్తించేందుకు ఇది వరకే అధికారులు, సిబ్బంది గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నారు.

## వ్యసనాలకు దూరంగా ఉండాలి

నార్నూర్, జనవరి 19 : ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉండాలని మాతంగ్ రుషి సంస్కార కేంద్రం వ్యవస్థాపకుడు సూర్యవంశీ పండరి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం లోకారి(బీ) గ్రామంలో మాతంగ్ రుషి కేంద్రం ఆధ్వర్యంలో మాతంగ్ సమాజ జన జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢ నమ్మకాలు నమ్మవద్దన్నారు. చెడు వ్యసనాలతో కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి రోజూ ధ్యానము చేయడం ఆరోగ్యానికి మంచిదన్నారు. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సాగురే పాండురంగ్, వాగ్మారే వామన్‌రావ్, అరవింద్, కాంబ్లే దిగంబర్, చిరంజీవి, విష్ణు, భజరంగ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సన్మానం

అభ్యర్థులను సన్మానిస్తున్న నాయకులు

ఎదులాపురం, జనవరి 19: ఆదిలాబాద్‌లో మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రూప్-4లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొప్పుల రమేశ్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉద్యోగం సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో మేకల మల్లన్న, బొబ్బిలి సుధాకర్, గంపల ప్రభాకర్, సుధీర్, రాజేశ్వర్, బేర దేవన్న, సూరం భగవాండ్లు, అశోక్, దాసరి బాబన్న, వెంకట స్వామి, పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు, మలపతి సుభాష్, సంటి రవి, నేతుల గంగన్న, మేదర